# ఆదికాండము 8 వ అధ్యాయము

## నీటి ఉపశమనము

1 దేవుడు నోవహును అతనితోకూడ ఓడలోనున్న సమస్త జంతువులను సమస్త పశువులను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు భూమి మీద వాయువు విసరునట్లు చేయుటవలన నీళ్లు తగ్గిపోయెను. 2అగాధ జలముల ఊటలును ఆకాశపు తూములును మూయ బడెను; ఆకాశమునుండి కురియుచున్న ప్రచండ వర్షము నిలిచిపోయెను. 3అప్పుడు నీళ్లు భూమిమీదనుండి క్రమక్రమముగా తీసిపోవు చుండెను; నూట ఏబది దినములైన తరువాత నీళ్లు తగ్గిపోగా 4ఏడవ నెల పదియేడవ దినమున ఓడ అరారాతు కొండలమీద నిలిచెను.

**Chapter 8;** ***God remembers Noah, and dries up the waters.*** 8:1 And God remembered Noah, and every living thing, and all the cattle that *was* with him in the ark: and God made a wind to pass over the earth, and the waters asswaged; 8:2 The fountains also of the deep and the windows of heaven were stopped, and the rain from heaven was restrained; 8:3 And the waters returned from off the earth continually: and after the end of the hundred and fifty days the waters were abated.

## నీళ్లు నేలమీదనుండి తగ్గినవో లేదో చూచుటకు

5నీళ్లు పదియవ నెలవరకు క్రమముగా తగ్గుచువచ్చెను. పదియవ నెల మొదటి దినమున కొండల శిఖరములు కనబడెను. 6నలుబది దినములైన తరువాత నోవహు తాను చేసిన ఓడ కిటికీ తీసి ఒక కాకిని వెలుపలికి పోవిడిచెను. 7అది బయటికి వెళ్లి భూమి మీదనుండి నీళ్లు ఇంకిపోవువరకు ఇటు అటు తిరుగుచుండెను. 8మరియు నీళ్లు నేలమీదనుండి తగ్గినవో లేదో చూచుటకు అతడు తన యొద్దనుండి నల్లపావురమొకటి వెలుపలికి పోవిడిచెను 9నీళ్లు భూమి అంతటిమీద నున్నందున తన అరకాలు నిలుపుటకు దానికి స్థలము దొరకలేదు గనుక ఓడలోనున్న అతనియొద్దకు తిరిగి వచ్చెను. అప్పుడతడు చెయ్యిచాపి దాని పట్టుకొని ఓడలోనికి తీసికొనెను. 10 అతడు మరి యేడుదినములు తాళి మరల ఆ నల్ల పావురమును ఓడలోనుండి వెలుపలికి విడిచెను. 11సాయంకాలమున అది అతని యొద్దకు వచ్చినప్పుడు త్రుంచబడిన ఓలీవచెట్టు ఆకు దాని నోట నుండెను గనుక నీళ్లు భూమి మీదనుండి తగ్గిపోయెనని నోవహునకు తెలిసెను. 12అతడింక మరి యేడు దినములు తాళి ఆ పావురమును వెలుపలికి విడిచెను. ఆ తరువాత అది అతని యొద్దకు తిరిగి రాలేదు.

***The ark rests on Ararat, Noah sends forth a raven and a dove.*** 8:4 And the ark rested in the seventh month, on the seventeenth day of the month, upon the mountains of Ararat. 8:5 And the waters decreased continually until the tenth month: in the tenth *month,* on the first *day* of the month, were the tops of the mountains seen. 8:6 And it came to pass at the end of forty days, that Noah opened the window of the ark which he had made: 8:7 And he sent forth a raven, which went forth to and fro, until the waters were dried up from off the earth. 8:8 Also he sent forth a dove from him, to see if the waters were abated from off the face of the ground; 8:9 But the dove found no rest for the sole of her foot, and she returned unto him into the ark, for the waters *were* on the face of the whole earth: then he put forth his hand, and took her, and pulled her in unto him into the ark. 8:10 And he stayed yet other seven days; and again he sent forth the dove out of the ark; 8:11 And the dove came in to him in the evening; and, lo, in her mouth *was* an olive leaf pluckt off: so Noah knew that the waters were abated from off the earth. 8:12 And he stayed yet other seven days; and sent forth the dove; which returned not again unto him any more.

## ఓడలోనుండి బయటికి

13మరియు ఆరువందల ఒకటవ సంవత్సరము మొదటినెల తొలిదినమున నీళ్లు భూమిమీదనుండి యింకి పోయెను. నోవహు ఓడ కప్పుతీసి చూచినప్పుడు నేలఆరియుండెను. 14 రెండవ నెల యిరువది యేడవ దినమున భూమియెండి యుండెను15అప్పుడు దేవుడు – నీవును నీతోకూడ నీ భార్యయు16 నీ కుమారులును నీ కోడండ్రును ఓడలోనుండి బయటికి రండి. 17 పక్షులు పశువులు భూమిమీద ప్రాకు ప్రతిజాతి పురుగులు మొదలైన సమస్తశరీరులలో నీతోకూడనున్న ప్రతి జంతువునువెంటబెట్టుకొని వెలుపలికి రావలెను. అవి భూమి మీద బహుగా విస్తరించి భూమిమీద ఫలించి అభివృద్ధి పొందవలెనని నోవహుతో చెప్పెను 18కాబట్టి నోవహును అతనితోకూడ అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును బయటికి వచ్చిరి. 19ప్రతి జంతువును ప్రాకు ప్రతి పురుగును ప్రతి పిట్టయు భూమి మీద సంచరించునవన్నియు వాటివాటి జాతులచొప్పున ఆ ఓడలోనుండి బయటికి వచ్చెను. 20అప్పుడు నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి, పవిత్ర పశువు లన్నిటిలోను పవిత్ర పక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠముమీద దహనబలి అర్పించెను. 21అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి–ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను; ఎందుకనగా నరుల హృదయాలోచనవారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను. 22భూమి నిలిచియున్నంతవరకు వెద కాలమును కోతకాలమును శీతోష్ణములును వేసవి శీతకాలములును రాత్రింబగళ్లును ఉండక మానవని తన హృదయములో అనుకొనెను.

***Noah goes out of the ark, offers sacrifice and God promises to curse the earth no more..*** 8:13 And it came to pass in the six hundredth and first year, in the first *month,* the first *day* of the month, the waters were dried up from off the earth: and Noah removed the covering of the ark, and looked, and, behold, the face of the ground was dry. 8:14 And in the second month, on the seven and twentieth day of the month, was the earth dried. 8:15 And God spake unto Noah, saying, 8:16 Go forth of the ark, thou, and thy wife, and thy sons, and thy sons' wives with thee. 8:17 Bring forth with thee every living thing that *is* with thee, of all flesh, *both* of fowl, and of cattle, and of every creeping thing that creepeth upon the earth; that they may breed abundantly in the earth, and be fruitful, and multiply upon the earth. 8:18 And Noah went forth, and his sons, and his wife, and his sons' wives with him: 8:19 Every beast, every creeping thing, and every fowl, *and* whatsoever creepeth upon the earth, after their kinds, went forth out of the ark., 8:20 And Noah builded an altar unto the LORD; and took of every clean beast, and of every clean fowl, and offered burnt offerings on the altar. 8:21 And the LORD smelled a sweet savour; and the LORD said in his heart, I will not again curse the ground any more for man's sake; for the imagination of man's heart *is* evil from his youth; neither will I again smite any more every thing living, as I have done. 8:22 While the earth remaineth, seedtime and harvest, and cold and heat, and summer and winter, and day and night shall not cease.